క్లుప్తంగా

నేడు వైఎస్సార్ జయంతి

అనంతగిరి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహిస్తున్నామని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్ శుక్రవారం కోరారు. కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరు కానున్నట్టు తెలిపారు.అనంతరం కాశీపట్నంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు.

విద్యాభివృద్ధికి కృషి



ఎంఈవో సుందర్‌రావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

దుంబ్రిగుడ: నూతన మండల విద్యాశాఖాధికారిగా శెట్టి సుందరరావు ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకుడు శెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో సీపీఎస్‌ఈఏ నాయకులు తదితరులు ఆయనను శుక్రవారం మర్యాదుపూర్వకంగా కలిశారు. ఆయన దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో సుందరరావు మాట్లాడుతూ మండలంలోని విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాయకులు రమేష్, కొండబాబు, పద్మభూషణ్, రవి, పీఆర్‌టీయూ అధ్యక్షుడు శెట్టి అప్పలరాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



వైద్యులతో కలసి మొక్కలు నాటుతున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లు

చింతూరు: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్ అన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రి ఆవరణలో సీఆర్‌పీఎఫ్ ఈ–42 బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల కారణంగా పచ్చదనంతో పాటు ప్రాణవాయువు అందుతుందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

రాజవొమ్మంగి: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని మండల ప్రెసిడెంట్ మోర్త బుజ్జి ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యులు స్థానిక కమ్యూనిటీ భవనంలో ఘనంగా జరుపుకొన్నారు. ఆయన మాట్లాడుతూ దళితుల హక్కులు, సాధికారిత కోసం ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను కూడా బీసీ రిజర్వేషన్ల తరహాలో ఏ,బీ,సీ డీ తరగతులుగా వర్గీకరించి సామాజిక ఆర్థిక సమానత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేతలు కామరాజు, జీవరత్నం, కిరణ్, అనిల్, చిన్నారావు, కొండబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుణ యాప్‌లతో అప్రమత్తం



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామమైన గంగంపాలెంలో ఎస్‌ఐలు కె.వి.నాగార్జున, రంగారావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రుణ యాప్‌ల బారిన పడి మోసపోవద్దన్నారు. రుణ యాప్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనచోదకులు రహదారి నియమాలు పాటించాలన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



అంజలి శనివారంలో గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల



పెదబయలులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

చింతపల్లి: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని అంజలి శనివారం పంచాయతీ పరిధిలో కొట్లగరువు, వంటలమామిడి, అంజలి శనివారం, సింగవరం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 172 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సక్రమంగా పథకాలు అందుతున్నాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు ప్రజల కోసం ఒక్క పథకమైనా అమలుచేశారా అని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు, అబద్ధపు హామీలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబును ఈ జన్మలో రాష్ట్ర ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టడం తథ్యమన్నారు. చింతపల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మిస్తామని గతంలో టీడీపీ పాలకులు హామీ ఇచ్చారే తప్ప అమలుచేయలేదని, అయితే తమ ప్రభుత్వ పాలనలో ఆస్పత్రిని నిర్మిస్తున్నామన్నారు. ఎంపీపీ అనూషాదేవి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ వెంగళరావు, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం మేలు

పెదబయలు: ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని రోగులపేట కాలనీ, రోగుల, పెదబయలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గుణ పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా 188 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చదువుల విప్లవాన్ని తీసుకొచ్చారని, పేద పిల్లల చదువుకు ఇబ్బందులు పడకుండా అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద తదితర పథకాలను అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్య తదితర పథకాలతో విద్యార్థులకు కోట్లాది రూపాయలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వచ్చి పథకాల అమలు, సమస్యల గురించి అడగడం, పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘన సీఎం జగనన్నకే దక్కిందన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగనన్నకే మద్దతు తెలియజేస్తామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. జై జగన్.. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, సర్పంచ్ పలాసి మాధవరావు, వైస్ సర్పంచ్ గంగాధరం, నాయకులు గంపరాయి సూరయ్య, కనకరాజు, వెంకయ్య, అనంతరావు, సుబ్రహ్మణ్యం, కొండబాబు.రూడ లక్ష్మణరావు, మాజీ జెడ్పీటిసిలు.కొంటా సూర్యనారాయణ, జర్సింగి గంగాభవాని, మాజీ ఎంపిపి సల్లంగి ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కోడా సావిత్రి, జెసీఎస్ మండల కన్వీనర్ అజయ్ కుమార్, వార్డు సభ్యులు అజయ్‌కుమార్.లక్ష్మీ గ్రామ పెద్దలు జగన్నాథం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

80 మంది రోగులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లిఖిత

రాజవొమ్మంగి: మండలంలోని సూరంపాలెం గ్రామంలో డాక్టర్ లిఖిత ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు డాక్టర్ లిఖిత చెప్పారు. వీరిలో 18 మంది గర్భిణులు, ముగ్గురు సుగర్ పేషెంట్లకు, ఐదుగురు బీపీ ఉన్నవారికి ప్రత్యేక చికిత్స అందజేశామన్నారు. సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఎంపీహెచ్ఈవో వాసు, ఎంటీఎస్ సోమరాజు, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

తీరిన టీసీల సమస్య

రాజవొమ్మంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టీసీ పుస్తకాలు సరఫరా కావడంతో సమస్య తీరింది. పాఠశాలలో టీసీల సమస్యపై ఇటీవల జరిగిన మండల ప్రజాపరిషత్ సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకొని రాగా, అధికారులు స్పందించారు.

శుక్రవారం పాడేరు విద్యాశాఖ కార్యాలయం నుంచి పాఠశాలకు అవసరమైన టీసీ, ఇతర రికార్డు పుస్తకాలు వచ్చాయని హెచ్ఎం గోపాలకృష్ణ తెలిపారు. టీసీలు అవసరమైన వారు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం



దుంబ్రిగుడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, అధికారులు



గెమ్మెలిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి, అధికారి గోవిందరాజులు



ఆదాకులలో సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్



కోనలోవలో ధ్రువపత్రాలు పొందిన వారితో తహసీల్దార్ తాతారావు తదితరులు



బోదులూరులో అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

దుంబ్రిగుడ: మండలంలోని అరమ, కండ్రుం పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు మంజూరైన ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ బాక ఈశ్వరి తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయన్నారు. ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, సర్పంచ్ హరి, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి, గ్రామ సచివాలయ కన్వీనర్ గణపతి, నాయకులు సింహాచలం, మల్లేష్, దళపతి, ఈవోపీఆర్డీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని వంజరి–1, గెమ్మెలి గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరైన ధ్రువీకరణ పత్రాలను వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయటానికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.వంజరిలో–350 ధ్రువపత్రాలు, గెమ్మెలిలో–320 ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధికారి డీపీఆర్వో గోవిందరాజులు, ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ అప్పలస్వామి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సీడీపీవో సువర్ణమ్మ, సర్పంచ్‌లు ఐసరం హనుమంతరావు, సీదరి కొండబాబు, రవిసీ, ఎంపీటీసీ సభ్యురాలు మధు, మాజీ సర్పంచ్ వంజరి సీతారాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: అడాకుల, రేవళ్ల గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో 202 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అప్పన వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, మండల కన్వీనర్ బండి సుధాకర్, సచివాలయ కన్వీనర్ గాడి అచ్చిరాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రీముల గంగరాజు, ఎంపీడీవో లాలం సీతయ్య, తహసీల్దార్ తిరుమలరావు, ఏవో ఉమాదేవి, ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్, సర్పంచ్ సత్యవతి, ఈవోఆర్డీ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

అడ్డతీగల: కోనలోవలో జగనన్న సురక్ష కార్యక్రమంలో 135 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దార్ తాతారావు, ఎంపీడీవో రత్నరాజు, సర్పంచ్ భూముల అర్జుమ్మ పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని బోదులూరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 321 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ లలితకుమారి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ సాదల ప్రేమ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ లక్కోండ రవికుమార్, ఎంపీడీవో వి.శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తుమ్మడు లత, మండల జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని మర్రిపాలెంలో జరిగిన కార్యక్రమంలో 480 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం మాట్లాడుతూ జగనన్న సురక్షతో అన్ని వర్గాలకు ఎంతో మేలు అని అభివర్ణించారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లుదొర, రామలక్ష్మి, ఎంపీడీవో సిద్దేశ్వరరావు, ఏపీఎం జేమ్స్, ఆర్ఐ ఫయాజ్ భాషా, జిలానీ, కార్యదర్శి శివ గణేష్, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: యార్లగడ్డలో జరిగిన కార్యక్రమంలో 150 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల పద్మావతి, సచివాలయాల మండల కన్వీనర్ కరణం కనకరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటమణారెడ్డి, నాయకులు దాగేరి గంగరాజు, ఈఓపీఆర్‌డీ మధుసూధనరాజు, కార్యదర్శి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని రాజుపేటలో జరిగిన కార్యక్రమంలో పలువురుకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంపీడీవో రత్నకుమారి, సర్పంచ్ వడ్డానపు శారద, ఎంపీటీసీ సభ్యులు బంధం విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ ముంజపు రాంబాబు, నాయకులు శ్రీనివాస్, మాచర్ల గంగులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాలెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం



యార్లగడ్డలో ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారులు



రాజుపేటలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రంగశీలలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం



మెరకచింతలో బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ పద్మకుమారి, నాయకులు

హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ నందివలస గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సర్పంచ్ పాంగి మోహన్‌దాస్, పాటి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని మెరకచింత పంచాయతీ కేంద్రంలో బోరు నిర్మాణ పనులకు సర్పంచ్ దూసురి పద్మకుమారి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. జెడ్పీ నిధులు రూ.1.20లక్షలతో బోరు నిర్మించనున్నట్టు తెలిపారు. పార్టీ యువజన విభాగ జిల్లా కార్యదర్శి నైని సత్తిబాబు, నాయకుడు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ నీలవేణి, పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి వినయ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు

అనంతగిరి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ శెట్టి నీలవేణి, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో సూర్యవాణి అకాడమీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. పోటీలను ఎంపీపీ శెట్టి నీలవేణి, పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సూర్యవాణి అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. అకాడమీ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌ను అభినందించారు. గిరిజన యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల్లో బాగా రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలుంటాయన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సహకారంతో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకం ఉంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందులకు టోర్నీలో విజేత టీమ్‌కు రూ.6వేలు తన సొంత నిధులను అందజేస్తున్నట్టు చెట్టి వినయ్ ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రా సూర్యనారాయణ, సర్పంచ్‌లు మొష్య, సింహాద్రి, నాయకులు స్వామి, గంగులు, మధుసూధన్, లక్ష్మణ్, ఎంపీడీవో కుమార్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ



రేఖపల్లి ఆర్బీకేలో వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బొజ్జయ్య, వ్యవసాయాధికారి లక్ష్మణ్

వీఆర్ పురం: మండలంలోని రేఖపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం రాయితీపై విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో రఘు మాట్లాడుతూ ఎంటీయూ–1121 రకం క్వింటాకు 10 శాతం రూ.120 చెల్లించి రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఎంపీపీ కారం లక్ష్మీ, సర్పంచ్ పూనెం సరోజని, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, మండకం కన్నారావు, ఆర్‌బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రామవరం రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వరి విత్తనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ బుచ్చమ్మ ,సచివాలయ కన్వీనర్లు ఆసు లక్ష్మణరావు,మాడి ముత్యాల రావు, సోడె రాజబాబు, గృహసారథులు మిడియం రామకృష్ణ, ఆసు భీష్మారావు పాల్గొన్నారు.

రంపచోడవరం: ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. రంపచోడవరం సచివాలయం–1 కార్యాలయంలో శుక్రవారం రైతులకు 90 శాతం రాయితీపై విత్తనాలను సర్పంచ్ బొజ్జయ్య, వ్యవసాయాధికారి లక్ష్మణరావు శుక్రవారం పంపిణీ చేశారు. సర్పంచ్ బొజ్జయ్య మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. పంట వేసిన ప్రతి రైతు ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు.

మలేరియాపై అప్రమత్తం అవసరం

రాజవొమ్మంగి: ప్రతి పీహెచ్‌సీ పరిధిలో రెండో విడత మలేరియా దోమల నివారణ మందు పిచికారీను పకడ్బందీగా చేపట్టాలని రంపచోడవరం ఏడీఎంహెచ్‌వో టి.అనూష సిబ్బందిని సూచించారు. స్థానిక పీహెచ్‌సీను ఆమె శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మలేరియా పట్ల పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. జ్వర పీడితులకు రక్తపూతలు సేకరించి వెంటనే రిపోర్టు ఇవ్వాలని, పాజిటివ్ వచ్చిన వారికి తక్షణ వైద్య సహాయం అందివ్వాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులకు వైద్య సేవలందించడంపై సిబ్బందికి పలు సూచనలిచ్చారు. పీహెచ్‌సీలో ఎంపీహెచ్‌ఈఓగా పనిచేస్తూ గతంలో మరణించిన కొంగర శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. అనంతరం జడ్డంగి పీహెచ్‌సీని సందర్శించి, వైద్య సేవలపై ఆరా తీశారు. రాజవొమ్మంగి పీహెచ్‌సీ రెండో డాక్టర్ నియామకానికి సంబంధించి కౌన్సెలింగ్ పూర్తయ్యిందని, ఇంకా ఎవరూ రిపోర్టు చేయలేదన్నారు. త్వరలో పీహెచ్‌సీకు రెండో డాక్టర్ నియామకం జరిగినట్టు ఏడీఎంహెచ్‌వో అనూష అన్నారు.

మాజీ ఎంపీపీకి పరామర్శ



అరుణకుమారిని కేజీహెచ్‌లో పరామర్శిస్తున్న చెట్టి వికాస్

అరకులోయ టౌన్: అరకులోయ మండలం మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకురాలు కార్తిక అరుణకుమారిని అరకు ఎమ్మెల్యే తనయుడు మన్యం ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్ శుక్రవారం విశాఖపట్నం కేజీహెచ్‌లో పరామర్శించారు. గుండెజబ్బుతో బాధపడుతూ కేజీహెచ్‌లో చేరిన అరకుకుమారిని ఆయనతో పాటు పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పరుశురాం, జోడి తదితరులు కలిసి, పరామర్శించి, ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

చట్టాలపై అవగాహన

దేవరాపల్లి: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని గ్రామ మహిళా సంరక్షణ అధికారి వరలక్ష్మి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దిశ యాప్, ఫోక్సో చట్టం తదితర అంశాలను వివరించారు.

చిన్నారికి అందని వైద్యం.. తల్లిదండ్రుల ఆవేదన

ముంచంగిపుట్టు: తమ చిన్నారికి వైద్యం అందించడంలో డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని జోలాపుట్టు పంచాయతీకి చెందిన వి.ఎస్.మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. వారి పది నెలల చిన్నారి జ్వరం, వాంతులు, విరేచనాలతో బాధపడుతుండడంతో మండల కేంద్రంలోని శిశు జనన నిరీక్షణ కేంద్రానికి(ఎస్ఎన్‌సీయూ) శుక్రవారం తీసుకొచ్చారు. కేంద్రంలో మూడు నెలలలోపు శిశువులకు మాత్రమే చికిత్స అందిస్తారని, సమీపంలో సీహెచ్‌సీకి తీసుకెళ్లాలని వైద్యాధికారి ఆశిష్ సూచించారు. సీహెచ్‌సీకి చిన్నారిని తీసుకెళ్లగా అక్కడి సిబ్బంది ఎస్ఎన్‌సీయూ తీసుకెళ్లాలని చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు ఆవేదన చెందారు. చిన్నారికి సకాలంలో చికిత్స అందించాలని కోరారు.

శాకంబరి అవతారంలో ఉమామహేశ్వరీ దేవి

దేవరాపల్లి: స్థానిక ఉమామహేశ్వరీ దేవి అమ్మవారు శాకంబరి అవతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి అత్యంత ఇష్టమైన రోజు కావడంతో అమ్మవారిని భక్తులు వివిధ రకాల కాయగూరలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకుడు చంద్రమౌళి వెంకట సూర్యనారాయణమూర్తి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. శాకంబరి అవతారంలో అమ్మవారిని భక్తులు దర్శించుకొని పులకించిపోయారు.